## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి.. కేసు నమోదు

**చేవెళ్ళ, మార్చి 31, ప్రభాతవార్త** ఓ వ్యక్తి అనుమానా స్పదంగా మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ ప్రదీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తూరు మండలం ఎముల్‌సర్వకు చెందిన అబ్దుల్ షేక్ మహముద్ భార్య ఐదేళ్ల క్రితం చనిపోయిందిని తెలిపారు. భార్య మృతి చెందినప్పటి నుండి జెపి దర్గా వద్ద బిక్షాటన చేస్తూ జీవించేవాడని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుండి మహమ్మద్ తన కుటంబ సభ్యులను వదిలి అదే గ్రామానికి చేందిన బీబీ బేగం, రజీయా బేగం, జియాగూడకు చేందిన ఖాదర్‌లతో కలిసి వివిద జాతర్లలో బొమ్మలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. గత రెండు నెలల క్రితం వారితో కలిసి చేవెళ్లకు వచ్చి సిపిఐ కాలనీల్లో ఇల్లు అద్దేకు తిసుకుని జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. శనివారం మద్యాహ్నం కళ్లు, మద్యం సేవించి మహమ్మద్ ఇంట్లోనే పడుకున్నాడని తెలిపారు. రాత్రి 9.30 గంటల సమయంలో మహమ్మద్ మృతదేహంను దుప్పటిలో చుట్టి, ముక్కులో నుండి రక్తం కారుతుండటంను చుట్టు పక్కల గ్రామాల ప్రజలు గమనించి పోలీసులకు సమాచారంను అందించారు. పోలీసులు సంఘటన స్దలంకు చేరుకుని అనుమానస్పదంగా కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శంషాబాద్ మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా బంగారం కుమార్

**శంషాబాద్, మార్చి 31, ప్రభాతవార్త** శంషాబాద్ మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా బహదూర్ గూడకు చెందిన బంగారం కుమార్‌ను నియమించారు. బంగారం కుమార్ను మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ మండల శాఖ అధ్యక్షుడు గడ్డ శేఖర్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి విజయానికి కృషి చేస్తానాని అన్నారు. తనపై విశ్వాసంతోపార్టీ అప్పగించిన బాధ్యతల ను చిత్త శుద్ధితో నిర్వర్తిస్తానని అన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం



వివారాలు వెల్లడిస్తున్న సీఐ

## చంద్రకల్ చెక్‌ఫోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు

### నగదు,ఆభరణాలు సీజ్

**దౌల్తాబాద్,మార్చి 31,ప్రభాతవార్త:** తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు అయిన వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం చంద్రకల్ గ్రామంలోని చెక్‌ఫోస్ట్ వద్ద ఆదివారంరోజు వాహనాలు తనీఖీ చేస్తుండగా సూమారు 6,76,000 వేల నగదు,ఆభరణాలు సీజ్ చేసినట్లు కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో తెలిపారు.గుర్మిట్కల్ నుండి హైదరాబాద్‌కు ఎపి 39 డిపి 9421 నెంబర్ గల కారును తనిఖీలు చేయగా 1,68,500 రూ.లనగదు,2,50,000 రూ.లు విలువగల బంగారం,1,40,000 వేల రూ.లు గల వెండి మరియు అదే సమయంలో మరొక వాహనమైన కెఎ 33 ఎమ్ 9833 నెంబర్ గల వాహనంలో 1,75,000 రూ.ల నగదును పోలీసులు పట్టుకున్నారు.ఈ రెండు వాహనాల్లో సుమారు 6,76,000 వేల విలువగల నగదు,ఆభరణాలు సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీశైలం యాదవ్,ఏఎస్సై మూత రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కందుకూరులో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్



నేదునూరులో పోలీసు బలగాలు కవాతు దృశ్యం

**కందుకూరు, మార్చి 31, ప్రభాతవార్త:** జరుగబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కందుకూరు సిఐ మక్బూల్‌జాని ఆద్వర్యంలో ఆదివారం మండల పరిదిలోని నేదునూరు, బాచుపల్లి, పులిమామిడి, ధన్నారం, చిప్పలపల్లి, గ్రామాలలో సిఐఎస్‌ఎఫ్ కేంద్ర సాయుద భలగాలతో ఈ కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మక్బూల్‌జాని మాట్లాడుతు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును జరుగబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు బాద్యతగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను కాపాడాలని ప్రలోబాలకు లొంగకుండా బెదిరింపులకు భయపడకుండా స్వేచ్చగా ఓటు వేయాలన్నారు. అరాచక మరియు సంఘవిద్రోహ శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని శాంతిని కాపాడుతు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, సిఐఎస్‌ఎఫ్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ జవాన్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసే చేరికలు

**కీసర, మార్చి31, ప్రభాతవార్తః** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్దిని చూసే వివిద పార్టీల నుండి వలసలుగా వస్తున్నారని మేడ్చల్ నియోజకవర్గ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. ఆదివారం చీర్యాల గ్రామంలోని ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్ది పట్నం సునీత మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు కష్టపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి మంచివారిని మాత్రమే ఆహ్వానిస్తున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి పాల్పడిన వారిని పార్టీలో చేర్చుకోవడం జరుగదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, ఎంపి టిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మధు యాదవ్, జూపల్లి రవీందర్, సీనియర్ నాయకులు తటాకం ఉమాపతిశర్మ ,గూడూరు ఆశోక్‌గౌడ్, గోవింద్‌సింగ్, వేణు, హరిబాబు, జనగాం భూపతి, చీర సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ ఇంట్లో మాట్లాడుతున్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్

# ఎన్నికల్లో ఫిర్యాదుల కోసం సి-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలి

**అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదులతో ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 13కేసులు పరిష్కారం : కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, ప్రభాతవార్త**

బాధ్యత గల పౌరులుగా ఎన్నికలలో అక్రమాలు, ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలనుకుంటే సి-విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఆదివారం ఆయన పేర్కొంటూ ఎన్నికల కమిషన్ రూపొందించిన సి-విజిల్ యాప్‌ను మొబైల్‌లో యాప్‌లో గూగుల్ పే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకుని మొబైల్ నందు నెంబర్ ద్వారా దానిలో రిజిష్టర్ చేసుకోవాలని ఆ తరువాత ఓటిపి వస్తుందని దానిని నమోదు చేస్తే సి-విజిల్ యాప్ సిద్దమైనట్లు అని అన్నారు. సి-విజిల్ ద్వారా ఎన్నికల అక్రమాలపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఎన్నికల నియమావళికి భిన్నంగ ఉన్న దేనిపైననైనా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా డబ్బు పంపకాలు, ఉచితాలు ఓటర్లను ప్రలోభ పెట్టినా, మద్యం సరఫరా చేసినా, నేరపూర్తి చర్యలతో భయభ్రాంతులకు గురిచేసినా, లెక్కకు మించి ఖర్చు చేసినా, మతపరమైన ప్రసంగాలు చేసినా ఫిర్యాదులు, తాజా ఫోటోలు, వీడియోలు తీసి యాప్‌లో అప్లోడ్ చేయాలని అన్నారు. 100నిమిషాల లోపే ఉల్లంఘనపై చర్యలు తీసుకుంటామని అన్నారు. సి-విజిల్ యాప్‌లో అప్లోడ్ చేసిన ఫిర్యాదు చేసినా, ఐదు నిమిషాలలోపు జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో గల మానిటరింగ్ సెల్‌కు తెలుస్తుందన్నారు. ఆ తరువాత ఐదు నిమిషాల్లోనే క్షేత్రపరిశీలన అధికారి అయిన ఎస్ఎస్‌టి,ఎఫ్ఎస్‌టి బృందం విచారణ నిమిత్తం పంపబడుతుందని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 15నిమిషాల్లో ఫిర్యాదులో తెలిపిన స్థలంనకు చేరుకుని క్షేత్ర విచారణ చేసి 30నిమిషాల్లో వివరాలు సేకరిస్తారన్నారు. తమ నివేధికను సంబంధిత రిటర్నింగ్ అధికారికి నివేధిస్తారని కలెక్టర్ తెలిపారు. దానిపై రిటర్నింగ్ అధికారి 50నిమిషాల్లో నివేధికను పరిశీలించి ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరిగినట్లు అయితే చట్టరీత్య చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలో 24గంటలు సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్‌నెంబర్లను గోప్యంగ ఉంచటం జరుగుతుందని అన్నారు. సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేసే వ్యక్తులు పక్కా ఆధారాలతో ఫిర్యా దు చేయాలని, తీరా ఆ ప్రదేశానికి చేరుకునే లోపు ఆధారాలు లేకుండ ఉండటం వల్ల సమయం వృధా చేయటం జరిగిందని, క్రితంలో ఇలాంటి పొరపాట్లు గమనించటం జరిగిందన్నారు. ఆధారాలు పక్కా రుజువులతో ఉన్నపుడే ఫిర్యా దులు చేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగ ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా 13కేసులు పరిష్కరించటం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు.

# కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావడం ఖాయం

### 20 సంవత్సరాలు తెలంగాణ కోసం పోరాడినం
### 370 ఆర్టికల్‌ని రద్దు చేసిన ఘనత మోడీదే
### మల్కాజిగిరి పార్లమెంట్ సీటు బిజేపిదే
### పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్



సమావేశంలో నాగారం మున్సిపల్ చైర్మన్‌ని బిజేపి పార్టీలో చేర్చుకున్న మల్కాజిగిరి బిజేపి పార్టీ అభ్యర్ది ఈటల రాజేందర్

**కీసర, మార్చి 31, ప్రభాతవార్తః** కేంద్రంలో మళ్లీ మోడీ ప్రభుత్వం రావడం ఖాయమని మల్కాజిగిరి పార్లమెంట్ బిజేపి పార్టీ అభ్యర్ది ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతీ గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం 20 సంవత్సరాలు కొట్లాడి తెలంగాణాను సాధించుకున్నామన్నారు. 38 లక్షల మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తనకు ఉందని తనను తప్పక పార్లమెంట్‌కు పంపిస్తారన్నారు. మల్కాజిగిరి ప్రజల అంతరంగంలో బిజేపి పార్టీని గెలిపించాలనే తపన ఉందన్నారు. బిజేపి కాంగ్రెస్ పార్టీలు అతి తక్కువ మెజార్టీతో ఉన్నదని బిజేపి పార్టీపై సోషల్ మీడియాపై వచ్చే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. మల్కాజిగిరిలో అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. మౌలాలీలో ఒక కార్పొరేటర్ ఇంటికి వెలితె అక్కడ 300 వందల మంది కార్యకర్తలు ఉన్నారని అక్కడ మొత్తం 53 బూతులు ఉన్నాయని అందులో అత్యధిక బూతులలో బిజేపి పార్టీకి మెజార్టీ రావడం ఖాయమని కార్యకర్తలు చెప్పారన్నారు. దేశ ప్రధాని పార్లమెంట్ ఎన్నికలకు తొలి శంఖారావం మల్కాజిగిరి నుండే ప్రారంభించారని ఇక్కడ బిజేపి పార్టీ గెలవడం ఖాయమన్నారు. మోడిని ఆశీర్వదించడానికి ప్రతి ఇంటి నుండి తల్లి బిడ్డ వచ్చారని, మల్కాజిగిరిలో అసాంత జనప్రవాహన్ని చూసి మోడీ ఆశర్యపోయారన్నారు. ప్రధానమంత్రిని బిజేపి పార్టీ ఎత్తుకోవడం కాదు దేశ ప్రజలే మోడీని ఎత్తుకుంటున్నారని అన్నారు. మల్కాజిగిరి ప్రజలు చూపించిన ప్రేమను మోడీ ఎప్పటికి మరువలేరన్నారు. తెలంగాణాలో పార్లమెంట్ ఎన్నికల్లో 12 సీట్లు రావడం ఖాయమన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవం తులన్నారు. ఎవరికి ఓటు వేసి గెలిపించాలో వారికి బాగా తెలుసు అన్నారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డిని ఓడిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినా కొట్లాడేటోడు ఒకడు ఉండాలని మల్కాజిగిరి ప్రజలు రేవంత్‌రెడ్డిని గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తే, కనీసం ప్రజల సమస్యలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికి రేవంత్ మల్కాజిగిరి నాది నాది అంటాడు, ఇక్కడ నీకు ఏముందని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 7 నియోజకవర్గాల్లో ఒక్కటి కూడా గెలవకపోవడం కాంగ్రెస్ పార్టీకి సిగ్గులేదా అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఎక్కడా ఓడిపోయినా పరువలేదు కానీ మల్కాజిగిరిలో గెలవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని కానీ ఇక్కడ బిజేపి పార్టీ గెలవడం ఖాయమన్నారు. అనంతరం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్, వివిద పార్టీల నుండి వచ్చిన 300 మంది కార్యకర్తలు, నాయకులను కండువా కప్పి బిజేపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేపి పార్టీ అధ్యక్షులు విక్రంరెడ్డి, నాగారం మున్సిపల్ బిజేపి అధ్యక్షులు వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు దేశం మల్లేష్‌గౌడ్, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోల బాలరాజు యాదవ్, నాయకులు నారెడ్డి నందారెడ్డి, కొంపల్లి మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం ..!

**చేవెళ్ల కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి**

**పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**

**తాండూరు, మార్చి 31, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ది సంక్షేమం కొనసాగుతుందని.. గత పదేళ్లుగా బీఆర్ఎస్ హాయాంలో తెలంగాణ రాష్ట్రం అప్పులతో కూరుకుపోయిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి .. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లుగా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని 10లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. రూ.38వేల కోట్ల కాంట్రాక్టు బిల్లులు పెండింగ్‌లో ఉంచిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో 6గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి 100రోజుల్లో హామీలను అమలు చేసి చూపిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ పార్టీ నుండి నేతలు చేరేస్థాయికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని గుర్తుచేశారు. ఇందులో భాగంగానే పార్లమెంట్‌పై పట్టుండి ప్రజల్లో మంచి వ్యక్తిగా గుర్తింపు ఉన్న రంజిత్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడమే కాకుండా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టారని అన్నారు. చేవెళ్లతో పాటు సీఎం ప్రాతనిధ్యం వహిస్తున్న మల్కాజిగిరిలో కూడి వికారాబాద్ జెడ్పి చైర్‌పర్సన్ సునితారెడ్డిని నిలబెట్టారని తెలిపారు. ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా ఎంపీగా ఆదరించి గెలిపించిన ప్రజల కోసం పనిచేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఉన్న ఎంపీ కొండా ప్రజలకు సేవ చేసిందేమి లేదని విమర్శించారు. మరోసారి ఎంపీగా గెలిపిస్తే ప్రజల్లోనే ఉండి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం కోసం 6గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సమాకారంతో తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవుని పడకల్‌లో ముగిసిన బండలాగుడు పోటీలు

**తలకొంపల్లి, మార్చి 31, ప్రభాతవార్త** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్‌లో నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ నెల 29న ప్రారంభమైన శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఎద్దుల బండి పోటీలతో పెద్ద ఎత్తున ప్రజలను ఉత్సాహానికి గురిచేశాయి. మొత్తం నాలుగు జతల ఎడ్లు పోటీల్లో పాల్గొన్నారు. వైఎస్ఆర్ జిల్లాకు చెందిన పొద్దుటూరు మండలానికి చెందిన చంద్ర ఓబుల్‌రెడ్డికి చెందిన రెండు జతల ఎడ్లు పోటీలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచాయి. నాగర్‌కర్నూల్ జిల్లాకు తాదాక్ మండలానికి చెందిన యాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అఖిశేష్‌రెడ్డికి చెందిన ఎద్దుల జత 2450 అడుగులలో 25 నిమిషాల్లో ఛేదించగా, 2750 అడుగులలో మొదటి స్థానం సాధించింది. వనపర్తి జిల్లాకు చెందిన చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామానికి చెందిన గోపాలకృష్ణ ఎడ్లజలు పోటీల్లో పాల్గొని ప్రజలను ఉత్సాహానికి గురుచేశాయి. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ శ్రీశైలం దశబ్ది టౌన్‌షిప్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి డోకూరి ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొని గెలుపొందిన ఎడ్ల జతలకు బహుమతులు అందజేశారు.



# ఘనంగా శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం

### అగ్నిగుండాలు..బోనాల ఊరేగింపు
### పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, నాయకులు, భక్తుల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 31, ప్రభాతవార్త** తూంకుంటలో శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం, అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు కార్యక్రమాలను (శ్రీమల్లన్న పండుగను) ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టి కేంద్రంలో శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవంను ఘనంగ నిర్వహించారు. ఆ తరువాత అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తరువాత బోనాలు ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. నూతనంగ నిర్మించిన శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయంలో శ్రీమల్లిఖార్జునస్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ట, ధ్వజసన్థంభ ప్రతిష్ట కార్యక్రమాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగతి తెలిసిందే. తూంకుంటలో శ్రీమల్లిఖార్జునస్వామి జాతర పండుగను గ్రామ పెద్దలు, యాదవ సంఘం వారు పాల్గొని ఘనంగ నిర్వహించారు. ఆదివారం శ్రీమల్లిఖా ర్జునస్వామి కల్యాణోత్సవంను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, గ్రామ పెద్దలు మాజీ సర్పంచు బి.దయాసాగర్‌యాదవ్, మాజీ ఎంపిపి బి.చంద్రవేఖర్‌యాదవ్, మాజీ సర్పంచులు ఎద్దు నాగేశ్‌యాదవ్, బి.పద్మకృష్ణయాదవ్, కౌన్సిలర్ బి. రాజుయాదవ్, పి.నర్సింగ్‌రావుగౌడ్, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివా స్‌రెడ్డి, నాయకులు పి.వీరారెడ్డి, భరత్‌సింగ్, నాయకులు ఎ.శ్రీనివాస్‌యాదవ్, పరమేశ్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఆ తరువాత మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, కౌన్సిలర్ ఎస్.మధుసూ దన్‌రెడ్డి, పలువురు నాయకులు టిఆర్ రవీందర్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, టి.లింగంగౌడ్, రాంచందర్‌యాదవ్, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్, పలువురు వివిధ పార్టీల నాయకులు, యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.

ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులను గ్రామ పెద్దలు, మాజీ సర్పంచు బి.దయాసాగర్‌యాదవ్, పలువురు నాయకులు సన్మానించారు. ఆలయం వద్ద శ్రీమల్లన్న పండుగను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తూంకుంట గ్రామంలో శ్రీమల్లిఖార్జునస్వామి నూతన ఆలయాన్ని నిర్మించుకుని విగ్రహాన్ని ప్రతిష్టంప జేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చటం, శ్రీస్వామి వారి కల్యాణోత్సవం, అగ్నిగుండాలు, బోనాలు ఊరేగింపు కార్యక్రమాలతో గ్రామంలో ప్రజలు, యాదవులు అందరు పండుగను ఘనంగ కన్నుల పండుగగా జరుపుకున్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ పోలీస్‌ల దాడులు



తయారీ స్థావరాలను ధ్వంసం చేస్తున్న పోలీస్‌లు

**బొంరాస్‌పేట్, మార్చి31, ప్రభాతవార్త :** డిప్యూటీ కమీషనర్ రంగారెడ్డి డివిజన్ ఆదేశాల ప్రకారం అసిసెంట్ కమీషనర్ కిషన్ అధ్వర్యంలో ఎసీ టీ ఇన్స్పెక్టర్ రంగారెడ్డి టీం, డిటీఎఫ్ వికారాబాద్, ఎస్ఎచ్ఓ కొడంగల్, పరిగి, తాండూర్, మోమిన్‌పేట్, వికారాబాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బందితో కలిసి కొడంగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొంరాస్‌పేట్‌మండలంమైసమ్మగడ్డతాండ, భోజన్నగడ్డతాండ, బుర్రితాండ, దౌల్తాబాద్ మండలం నంద్యానాయక్‌తాండ, ఎల్‌జీతాండ, కిష్ట్యనాయక్‌తాండలలో ఎక్సైజ్ పోలీసులు ఆదివారం ఆకస్మికంగా నాటుసారా తయారీ స్థావరా లపై దాడులు చేశారు. ఈ దాడులలో 13లీటర్ల నాటుసారా, 800లీటర్ల బెల్లం పానకంను గుర్తించి బెల్లం పానకంను అక్కడే ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇట్టి దాడులలో 6కేసులను నమోదు చేయడంతోపాటు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఎ1గా డెగావత్ మణిబాయి భర్త గట్యానాయక్ వయస్సు 45 మైసమ్మగడ్డతాండ, ఎ2గా డెగావత్ గమ్లమ్మ భర్త మన్యనాయక్ వయస్సు 55 మైసమ్మగడ్డ తాండ, సబావత్ పూజ భర్త లాలునాయక్ వయస్సు 43 నంద్యానాయక్‌తాండకు చెందిన ముగ్గురిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైన అక్రమంగా నాటుసారా, నల్లబెల్లంను అమ్మిన, తయారు చేయడంలో వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాంటి వారిపై పిడి యాక్టు నమోదు చేస్తామని ఎక్సైజ్ సిఐ వెంకటేశం హెచ్చరించారు.

## సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, మార్చి 31 ప్రభాత వార్తః ఆధ్యాత్మిక చింతనతోనే భక్తిభావం పెంపొందుతుందని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. పద్మారావునగర్‌లోని సాయిబాబా ఆలయం సమీపంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆదివారకం నిర్వహించిన వార్షిక పూజలలో ఆయన పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యాక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాయిరాం చారి, హరిచారి, బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, లక్ష్మీపతి, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి : దేవుడు


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ నేత దేవుడు

కంటోన్మెంట్, మార్చి 31 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని సీనియర్ కాంగ్రెస్ నేత డి.బి.దేవేందర్ దేవుడు,అయూబ్ ఖాన్‌లు తెలిపారు. ఆదివారం పికెట్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే కంటోన్మెంట్‌కు 49 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కేంద్రం నుంచి రావాల్సన రూ.700 కోట్లు విడుదల చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసు _ందన్నారు. కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, గత నెల 30న సిఎం రేవంత్ రెడ్డితో సమావేశమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వరదారాణి,ప్రకాశ్, ధనలక్ష్మి, హిమామ్, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మాదిగల కంటే మాలలే అధికంగా ఉన్నారు

సైఫాబాద్, మార్చి 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మాలలపైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘాలు చేస్తున్న విష ప్రచారాన్ని తక్షణమే మానుకోవాలని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌ప్రశాంత్ డిమాండ్ చేశారు. మాలల కంటే మాదిగలు అధిక జనాభా కలిగియున్నదని మాదిగలు అసత్య ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాడిక్కడ మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాల, మాల ఉపకులాలు అనగా మాల దాసరి, మాల నేతకాని, మహర్, మాల బేగరి, మాల మర్టిటి, ఆది ఆంధ్రమాల తదితర పేర్లతో ఎస్సీ జాబితాలో 23 మాల ఉప కులాలు ఉన్నాయని చెప్పారు. జనాభా రీత్యా మాదిగ కులాల కంటే మాల కులాలే తెలంగాణలో అత్యధిక జనాభాగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వాస్తావానికి మాలల కంటే మాదిగలే తెలంగాణలో విద్యా, ఉద్యోగ, వ్యాపార, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, జీవన రంగాలలో ముందున్నారని, కాని మాదిగలు మాలలపైన విష ప్రచారం చేస్తూ యావత్తు సమాజానికి అసత్య ప్రచారం చేసూ_ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

## చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగురవేస్తాం

### చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

అత్తాపూర్ మార్చి31,ప్రభాతవార్త : చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరేస్తామని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని ఉప్పర్‌పల్లి పిఆర్ ప్యాలెస్‌లో ఆదివారం రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ అధ్యక్షతన అసెంబ్లీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు....చేవెళ్ల గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని మూడు లక్షల మెజార్టీతో గెలుస్తున్నామని అన్ని సర్వేలు బిజెపికే మొగ్గు చూపుతున్నాయని అన్నారు.అదేవిధంగా కేంద్రంలో కూడా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ కానున్నారని జోష్యం చెప్పారు.పార్టీ గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు భూత్ స్తాయిలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.నాకు ఏ పార్టీలతో పోటి లేదని కేవలం బిజెపి అభ్యర్థులు ఈటల రాజేందర్,బండి సంజయ్,ధర్మపూరి అరవింద్‌తోనే పోటి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బక్క నర్సింహా రెడ్డి,నియోజకవర్గ ముఖ్యనాయకులు,కార్పొరేట్ తోకల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు,ఎంపిటిసిలు,నాయకులు పాల్గొన్నారు.

## చేనేత ఉత్పత్తులను ధరించి వారికి తోడ్పాటు అందించాలి

### ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్

హైదరాబాద్, మార్చి 31 ప్రభాతవార్త: నాణ్యమైన పట్టు వస్త్రాలను కేరాఫ్ అడ్రస్‌గా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందని మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ పేర్కొన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఆదివారం ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటు చేసిన సిల్క్ ఎగ్జిబీషన్‌ను ఆమె ప్రముఖ సింగర్ ఉషతో కలిసి ప్రారంభించారు. చేనేత కళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ప్రతి ఒక్కరు చేనేత ఉత్పత్తులను దరించి వారికి తోడ్పాటు అందించాలని కోరారు. సింగర్ ఉష తన గానంతో మధర మధురమైన పాటను పాడారు.సిల్క్ మార్క్‌లో నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరలకే అందిస్తూ చేనేత కాళాకారులకు ప్రోత్సహిస్తున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులకు శ్రీనివాసరావు కృషిని శైలజా రామయ్యార్ అభినందించారు. దేశంలోని ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారులు వారి ఉత్పత్తులను సుమారు 80 స్టాల్స్‌లో ఏర్పాటు చేశామని సిల్క్ ఇండియా సీఈఓ వినయ్ పేర్కొన్నారు. పోచంపల్లి, చెందేరి, ఇక్కత్ నానాయత్పేట్, బెనారస్, కొల్‌కతాకు చెందిన విభిన్నమైన చీరెలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డా.ప్రవీణ్ కుమార్, శ్రీదేవి, నురుప్, డా.సుధావాణి, వాణి మోచర్ల పాల్గొన్నారు. ఈ ఎగ్జిబీషన్ ఎప్రిల్ 7 వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## ఖానాపూర్‌లో ఘనంగా ఈస్టర్ వేడుకలు


ఖానాపూర్‌లో ఈస్టర్ పండగను జరుపుకుంటున్న బిఆర్ఎస్ గండిపేట మండల అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా

నార్సింగి, మార్చి 31 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని ఖానాపూర్ లో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బాప్టిస్టు చర్చి అధ్యక్షులు రామేశ్వరం నర్సిహా ్మ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు జరిగాయి. ఫాస్టర్లు డేవిడ్ ప్రకాశ్, సునీల్ బాబులు ఈస్టర్ వేడుకల గురించి సంఘం సభ్యులందరికి వివరించారు. క్రిస్మస్ పండగ వలే ఈస్టర్ పండగ కూడా క్రైస్తవులకు అత్యంత ఇష్టమైన, పెద్ద పండగ అని తెలిపారు. ప్రభువైన క్రీస్తు చనిపో యిన మూడో రోజు తిరిగి వచ్చిన రోజును ఈస్టర్‌గా జరపుకోవడం ఆచారంగా వస్తుందన్నారు. ఏసుక్రీస్తు తిరిగి వచ్చారని తెలుసుకున్న ఆయన అనుయాయులంతా ఆనందపరవశులయ్యారని, ప్రతీ క్రైస్తవుడు ఈ దినంను పండుగలా నిర్వహిచండుకోవాలని సూచించారు. ఏసుక్రీస్తు చనిపోయిన తరువాత ఆయన భక్తులు, అనుయాయులంతా నిరాశకు గురయ్యారని, వారి బాధను తీర్చేందుకు, నిత్యతం సంతోషంను ప్రసాదించేందుకే ఏసుక్రీస్తు తిరిగి వచ్చారని వివరించారు. అందరూ ఏసు సూచించిన మంచి మార్గంను అనుసరించాలని ఫాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నిజాంపేట మేయర్ నీలాగోపాల్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 31 ప్రభాతవార్తబి సికింద్రాబాద్ వారివారి కళాభవన్‌లో గీతాంజలి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నారి శక్తి సెలబ్రేటింగ్ ఉమెన్ హుడ్ వేడుకల్లో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షించి వారిని అభినందించారు. అనంతరం మేయర్‌ని స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ముందుగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన వెస్ట్‌మారెడ్ పల్లి ప్రిన్సిపల్, నారి సేన ఫౌండర్ వేద కుమారి, బౌరంపేట్ ప్రిన్సిపల్ గాయత్రి బోర్లగడ్డ, గీతాంజలి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ వారికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారని, నారి శక్తి గొప్పతనాన్ని వివరిస్తూ, విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించి, మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## పీ.వీ.కి భారత రత్న ప్రదానం చేయడం తెలుగు జాతికి దక్కిన గౌరవం

### సురభివాణీదేవి


రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎమ్మెల్సీ వాణీదేవికి స్వాగతం పలుకుతున్న బంధువులు,అభిమానులు

బేగంపేట మార్చి 31, ప్రభాతవార్త: శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మాజీ ప్రధాని పీ.వీ.నరసింహారావు తనయ,ఎమ్మెల్సీ సురభి వాణీదేవికి ఆదివారం మధ్యాహ్నం ఘన స్వాగతం లభించింది. ఢిల్లీ లోని రాష్ట్ర పతి భవన్‌లో భారత మాజీ ప్రధాని దివంగత పీ.వీ.నర్సింహారావుకు ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించింది.ఈ మేరకు ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో శనివారం పీ.వీ.కుమారుడు పీ.వీ.ప్రభాకర్ రావు రాష్ట్రపతి చేతుల మీదుగా భారత రత్న అవార్డును అందుకున్నారు.ఆ అవార్డు కార్యక్రమంలో పాల్గొని హైదరాబాద్‌కు వచ్చిన పీ.వీ.కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణీదేవికి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ పీ.వీ.కి భారత రత్న ప్రధానం చేయడం తెలుగు జాతికి దక్కిన గౌరవంగా ఆమె పేర్కొన్నారు. వాణీదేవి వెంట శేఖర్ మారం రాజు,అజిత ఉన్నారు.

## ప్రజా ఏక్తాపార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్దిగా ఎస్.తులసిగుప్త



గోషామహల్, మార్చి31 ప్రభాతవార్త: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజాఏక్తాపార్టీ అభ్యర్దిగా ఎస్.తులసిగుప్తను ఆపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త ప్రకటించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వచ్చే పార్టీలకు ప్రజలు తమ ఓటు ద్వారా తగ్గిన గుణపాఠంచెప్పాలని కోరారు.సామాజిక కార్యక్రమాలల్లో చురుకుగా ఉండే మహిళా నాయకురాలైన ఎస్.తులసి గుప్తను తమ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బరిలో నిలుపు తున్నట్లు అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త తెలిపారు.

## ఘనంగా కుటుంబ యోగా దినోత్సవం


యోగా చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 31 ప్రభాతవార్త: నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నిజాంపేట్ గోకరాజ్ రంగరాజ్ ఇంజనీరింగ్ కళాశాల దగ్గర పతంజలి యోగా ఆధ్వర్యంలో నిర్వహించిన కుటుంబ యోగా దినోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికి యోగా కుటుంబ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రోజు ఒక గంట పాటు యోగా చేస్తే ఏ డాక్టర్ దగ్గరికి వెళ్ళనవసరంలేదని తెలిపారు. యోగాతో అనేకమైన రోగాల నుండి కాపాడుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్ ఉంటే రోగాల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు. గత రెండు సంవత్స రాల క్రితం ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్న పతంజలి యోగావారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆయా రంగాల్లో ఉన్నతస్థాయిలో ఉన్నవారు, సమాజ సేవకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గల్లీ గల్లీలో బిజెపికి బలమైన నాయకత్వం ఉంది

### కేంద్రమంత్రి ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి


ఇండియన్ ఎయిర్ లైన్స్ కాలనీలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

బేగంపేట మార్చి 31,ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్రంలో బీజేపీకి గల్లీ గల్లీలో బలమైన నాయకత్వం ఉందని,ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజలంతా ఓట్లేసి మరోసారి ప్రధానిగా చూడాలని నిర్ణయించుకున్నారని,కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు.ఆదివారం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా బేగంపేట లోని భగవంతాపూర్,ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీ,బ్రాహ్మణవాడీల లో పర్యటించిన అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ బేగంపేట రైల్వేస్టేషన్ ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.బేగంపేట, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్లతో పాటు చర్లపల్లి టెర్మినల్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవలే ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.పాఠశాలలో టాయ్‌లెట్,డిజిటల్ క్లాస్ రూంల వంటి మౌళిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలియజేసారు.మే 13న తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని, నాలుగోదశలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయన్నారు.మోదీకి ఓటువేయాలని దేశమంతా నిర్ణయించుకుందని,మోదీని మరో సారి ప్రధాని కావడం ఖాయమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు.కాంగ్రెస్ పాలనలో పారిశ్రామిక వేత్తలు ధర్నాలు చేసేవారు. 6గంటల కంటే ఎక్కువగా కరెంట్ వాడితే పరిశ్రమలు మూసివేస్తామని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమం లో సికింద్రాబాద్ మహాంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి,పి.ఎల్.శ్రీనివాస్,అమీర్‌పేట కార్పోరేటర్ సరళ, బేగంపేట కంటెస్టెడ్ కార్పోరేటర్ రాజ్యలక్ష్మీ ఆనంద్,నెమలి ఆనంద్ (నందూ),భూమయ్య,యామగోని గంగాధర్ గౌడ్, మైసూర్ మధు,ై స.విజయ్‌కుమార్,విజయ్‌లాల్, అశోక్‌యాదవ్, శ్రావణ్‌కుమార్, సతీష్, సాయి, శరత్‌కుమార్, సిద్ధూ, విశాల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేరికపై హస్తంలో భిన్న స్వరాలు

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను కాంగ్రెస్‌లోకి వస్తే స్వాగతిస్తాం..

టిపిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్


నల్లకుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న పిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్

హైదరాబాద్, మార్చి 31 ప్రభాతవార్త: అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని టిపిసిసి కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్ అన్నారు.ఆదివారం నల్లకుంటలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ వైస్‌ఛైర్మన్ కట్టెల సుభాష్, పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్‌రెడ్డి, ధనార్జున్‌రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న నావ వంటిదని, ఆపార్టీకి రాష్ట్రంలో మనుగడ లేదన్నారు. అందుకోసమే నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాంగ్రెస్‌లోకి వస్తే తప్పేమిటని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కాలేరు వెంకటేష్‌కు రాజకీయ జీవితం ఇచ్చిందని ఆయన పార్టీలోకి చేరితే తామంతా అండగా నిలుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాలేరు వెంకటేష్ పార్టీలో చేరికపై ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామన్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. అంబర్‌పేట నియోజకవర్గం కూడా అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తుందని వారన్నారు. క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ నేతలు సిఎం రేవంత్‌రెడ్డి తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి నడుచుకుంటూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడంలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు మధు, ఉద్యమకారుడు పందరినాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, మురళి, న్యాయవాది విశ్వం పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాంగ్రెస్‌లోకి రానివ్వం..

అంబర్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు


విహెచ్ నివాసంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్

హైదరాబాద్, మార్చి 31 ప్రభాతవార్త: అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి చేస్తున్న ప్రయత్నాన్ని కొందరు అంబర్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటే ముందుగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీలో చేరాలని డిమాండ్ చేశారు. ఆదివారం అంబర్‌పేటలోని మాజీ ఎంపి వి.హనుమంతరావు నివాసంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు, పులి జగన్, టిపిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, తొలుపునూరి కృష్ణగౌడ్,రామ్మోహన్‌రావు, జె.సత్తిబాబు, యూసీన్ షరీఫ్‌లు తదితరులు పాల్గొని మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ నుండి కార్పొరేటర్‌గా గెలిచి బిఆర్ఎస్‌లోకి వెళ్లి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కాలేరు వెంకటేష్ అన్నారు. అలాంటి వ్యక్తిని తిరిగి పార్టీలోకి తీసుకోకూడదని పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.అవినీతి ఆరోపణలు, ఎలాంటి కేసులు లేని వ్యక్తులను మాత్రమే పార్టీలోకి తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌పై అవినీతి, అక్రమాల ఆరోపణలు ఉన్నాయని, ఆయన అవకాశవాది అని, అలాంటి వ్యక్తిని పార్టీలోకి తీసుకోకూడదని పార్టీ అధిష్టానవర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ అంబర్‌పేట ఎ,బి బ్లాక్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు, హరి తిలక్‌సింగ్, పంజాల వెంకటేష్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు జి.శ్రీధర్‌గౌడ్, రవికుమార్, ఫరీద్, జి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థికి సన్మానం

గన్‌ఫౌండ్రి, మార్చి31ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలను చేపడుతూ బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్న గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను గెలిపించాల్సిన అవసరం బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలపై ఎంతైనా ఉందని మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్ గుప్త పేర్కొన్నారు.ఆదివారం హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్‌అభ్యర్థి గడ్డంశ్రీనివాస్‌యాదవ్ మర్యాదపూర్వకంగా ఆదర్శనగర్‌లోని పి.మమతసంతోష్‌గుప్త నివాసంలో కలిసి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువ కప్పి సన్మానించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హాయంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తు చేశారు.కాంగ్రెస్ నాలుగు నెలల కాలంలో ఎప్పుడు వృద్ధులకు,వితంతులకు,ఒంటరిమహిళలు, వికలాంగులకుఫించను వస్తున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.

## ఎంపి ఎన్నికల్లో బండ్లగూడ నుంచి భారీ మెజారిటీ ఇస్తాం

### మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ


కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ హరికృష్ణ

నార్సింగి, మార్చి 31 ప్రభాతవార్త : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి భారీ మెజారిటీని ఇస్తామని మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ పేర్కొన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, సర్పంచ్ హరికృష్ణలు ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గాలి బలంగా వీస్తుందని, కార్యకర్తలంతా కసిగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేవెళ్ల గడ్డ పైనుంచే బిఆర్ఎస్‌కు ఒక్క సీటైనా గెలువాలని సవాల్ చేశారని, ఈ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి చూపించాల్సిన బాధ్యతను ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలన్నారు. సీఎం సవాల్ మన సవాల్‌గా స్వీకరించి, సైనికుడిలా ఒక్కో ఓటును పెంచుకుంటూ పోవాలన్నారు. పార్టీ ఆదేశించే అన్ని కార్యక్రమాలను బండ్లగూడ జాగీర్‌లో విజయవంతం చేస్తామన్నారు. పదేళ్ల పాటు కాంగ్రెస్ అధికారంకు దూరంగా ఉండడంతో నాయకులు అటు, ఇటూ వెళ్లారని, కార్యకర్తలు మాత్రం అలాగే ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ కార్యకర్తలు బెదిరిపోకుండా ప్రజలందరితో హస్తం గుర్తుపై ఓట్లే వేయించారని తెలిపారు. ఈ దఫా చేవెళ్ల గడ్డపై గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు ఖారారైపోయిందని నవీన్, హరికృష్ణలు స్పష్టం చేశారు.


చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.రంజిత్‌రెడ్డిని కలిసి సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

## ప్రజల ఆశీస్సులతో మరో సారి విజయం సాధిస్తా

### రంజిత్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 31 ప్రభాతవార్త : ప్రజలకు ఐదు సంవత్సరాలు నిత్యం అందుబాటులో ఉంటూ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేశానని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్. రంజిత్‌రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిది లోని పలు డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రంజిత్ రెడ్డిని కలిశారు.భవానీ కాలనీ మాజీ అధ్యక్షులు గోల్కొండ యాదయ్య, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్.ధనంజయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేష్‌తో పాటు పలువురు డాక్టర్.రంజిత్‌రెడ్డిని కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్,సాయిరెడ్డి, శ్రీరాములు, రవీందర్‌రెడ్డి, వెంకటేష్,లక్ష్మణ్, శ్రీశైలం, ఉస్మాన్,సతీస్, శ్రీనివాస్,రమేష్,ఫరీద్, దస్తగీర్,జోబెర్, యాదయ్య,కిశోర్ రాంబాబు, శేఖర్, నిరంజన్, నిఖిల్, రవి ముదిరాజ్, ధనంరెడ్డి,ఎజాజ్,విజయ్,ఓంప్రకాష్,శ్రీనివాస్,సుధాకర్,కృష్ణలు పాల్గొన్నారు.

## మేధోశక్తిని వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహద పడతాయి



వివేకానంద నగర్ శ్రీసాయిచైతన్య పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ శ్రీనువాస్

యూసుఫ్‌గూడ, మార్చి 31, ప్రభాతవార్త : విద్యార్థులలో దాగిఉన్న మేధోశక్తిని వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రధర్శనలు ఎంతగానో దోహద పడతాయని శ్రీసాయి చైతన్య టెక్నో పాఠశాల కరస్పాండెంట్ ఎమ్.శ్రీనువాస్ అన్నారు.రెండు రోజుల పాటు జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదివారం పాఠశాలలో జ్ఞాపికలను ప్రశంస పత్రాలను అందజేశారు.విద్యార్థులు దాదాపు 250వరకు వివిధ రకాల నమూనాలను వారి వారి మేధాశక్తితో తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు.వారు ప్రతిభలను గుర్తించి 6మంది విద్యార్థులకు నగదు బహుమతులను ప్రోత్సాహకంగా అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యక్షులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

కంటోన్మెంట్,మార్చి 31 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెనస్ అభ్యర్థులను గెలిపించి నసిఎం రేవంత్ రెడ్డికి,రాహుల్ గాంధీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని కంటోన్మెంట్ నసీనియర్ కాంగ్రెనస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు.అదివారం శ్రీగణేష్ అధ్వర్యంలో 5వ వార్డు మహేం ద్రహిల్ స,రవికాలనీ, బోయిన్‌పల్లి బాపూజీ నగర్,కారా ఖన పరిసనర ప్రాంతాల్లో కాలనీ ప్రతినిధులతో,పలు చర్చీల్లో పర్యటించి మే 13న జరిగే లోక్ నసభ, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెనస్ అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు,కాలనీ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్టీనసి మాజీ చైర్మన్ కొత్త నసంజీవరెడ్డి, రవికాలనీ నసొసైటీ ప్రతినిధులు శ్రీనివానస్ రెడ్డి, మంగమ్మ, నరి సంగరావ్, చంద్ర మోహన్, గోపాల్ రెడ్డి, మాధవి, సంతప్ కుమార్‌లు పాల్గొన్నారు.


పార్టీలో చేరినవారితో సుధీర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ తదితరులు

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**బోడుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త:** మేడ్చల్ నియోజకవర్గం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆదివారం పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గత పదేళ్ల బిఆర్ఎస్, బీజేపీ దోపిడీ పాలనతో ప్రజలు విసిగి పొయారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ పార్టీనీ దేశ వ్యాప్తంగా భారీ మెజారిటీతో గెలిపిండానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. తప్పుడు వాగ్దానాలతో ప్రజల ఆస్తులను భారీగా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఎంట్రన్స్ టెస్టులో మెరిసిన గిరిజన ఆణిముత్యం

### సరస్వతి పుత్రుడికి ఘన సన్మానం


అక్షిత్ నాయక్‌ను అభినందిస్తున్న నాయకులు

**నందిగామ,మార్చి 31 ప్రభాతవార్త:**
నందిగామ మండలం మేకగూడ గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మ తండాకు చెందిన మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నేత, ముడవాత్ సూక్యానాయక్ కుమారుడు అక్షిత్ నాయక్ (ఆరవతరగతి)ఆల్ ఇండియా సైనిక్ స్కూల్లో, జవహర్‌లాల్ నెహ్రు నవోదయ పాఠశాల ఎంపికకోసం జరిగిన ఎంట్రన్స్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించాడు. సామాన్య నిరుపేద వ్యవసాయ కుటుంబంలో పుట్టి చెట్టు చేమల్లో కొండ కోనల్లో అరకొర వసతులతో జీవనం గడుపు తూ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ నవోదయ పాఠశాలలో అర్హత సాధించడం గర్వకారణం అన్నారు. ముడవత్ అక్షిత్ నాయక్ ఎన్నిక కావడంపట్ల నందిగామ మండలం సిడి తండా గ్రామపంచా యతీ తాజా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ కాంగ్రెస్ యువనేత జటావత్‌లక్ష్మణ్ నాయక్ ఆర్‌బిచ్యానాయక్ హర్షం వ్యక్తం చేస్తూ దీవించారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు


వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్

**ధారూర్,మార్చి 31 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు,మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. మండల కేంద్రంలోని ఆశపుర కంపెనీ వద్ద ఎస్సై వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డబ్బు నగదు తీసుకెళ్తే సంబంధిత పత్రాలను తమతో ఉంచుకోవాలని పేర్కొన్నారు. 50వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.

### నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

**చేవెళ్ల, మార్చి 31 ప్రభాతవార్త :** నేడు బీఆర్ఎస్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంను విజయవంతం చేయాలని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కావలి గోపాల్ అన్నారు. సోమవారం కేజీఆర్ గార్డెన్‌లో సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య రానున్నారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజవకర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాను విజయవంతం చేయాలని కోరారు.

## అడుక్కునే నాయకుడు కావాలా..
## ప్రజల పక్షాన కొట్లాడే నాయకుడు కావాలా?

**గజ్వేల్/జగదేవ్‌పూర్/వర్గల్, మార్చి31(ప్రభాతవార్త):**
ప్రజలపక్షాన నిలబడి కొట్లాడే నాయకుడు కావాలా లేక హరీశ్‌రావు దగ్గర అడుక్కునే నాయకుడు కావా లో ప్రజలు తేల్చుకోవాలని బిజెపి ఎంపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం గజ్వేల్, జగదేవ్‌పూర్, వర్గల్‌మండలాల్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశా లకు బిజెపి ఎంపిఅభ్యర్థి రఘునందన్‌రావు హాజరై మాట్లాడుతూ 125 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి మెదక్ జిల్లా నాయకులు ఎంపి అభ్యర్థిగా నిలబడడానికి దొరకక ఇతర జిల్లా నాయకులను తెచ్చుకున్నారని, అదేవిధంగా బిఆర్ ఎస్ పార్టీకి 20 ఏళ్ల చరిత్ర ఉన్నప్పటికీ మెదక్ వాసి ఎంపి అభ్యర్థి దొరకక పక్క జిల్లాల నుంచి తెచ్చుకున్నారని ఎద్దేవ చేశారు. రంధ్రం పడిన పడవలాంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, అది మునిగిపోయే సమయం వచ్చింది కాబట్టి బిఆర్ఎస్ నాయకులు అందరూ కారు దిగి ఇతర పార్టీలోకి వెళ్తున్నారని, అలాంటి పార్టీని ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిన మోసానికి ఎంపి అభ్యర్థులు కరువయ్యా రని, బలవంతంగా పార్టీ టిక్కెట్ దక్కిన కూడా ఇతర పార్టీలోకి వెళ్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి వంద కోట్లతో ట్రస్టు ఏర్పాటుచేస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కలెక్టర్‌గా ఉన్న సమయంలో అతను సంపాదించిన సంపాదన కూడా వంద కోట్లు ఉండదని, ఆ వంద కోట్లు ఎక్కడినుంచి వచ్చాయన్నారు. భూదందాలు, మల్లన్నసాగర్ రైతులను ముంచి సంపాదించిన సొమ్ము అని ప్రజలు అనుకుంటున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పెద్దన్న కెసిఆర్ రూ. 2016 పెన్షన్ ఇస్తే ప్రస్తుతం చిన్నన్న రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే రూ.4వేలు ఇస్తానని నాలుగు నెలలు దాటుతున్నా పత్తాలేదన్నారు. రాష్ట్రంలో లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు కెసిఆర్ చేసిన అప్పుల కుప్పలు కని పిస్తున్నాయని, దీంతో రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రధానిగా రాహుల్ గాంధీ అవుతారని, అప్పుడు రాష్ట్రానికి నిధులు వస్తాయని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.


బాప్తిసం ఇస్తున్న మెథడిస్ట్ జిల్లా అధికారి విజయరావు

## క్రీస్తు పునరుద్ధానం మానవాళి కోసమే

### డిఎస్ రెవరెండ్ పిట్ట విజయరావు

**మొయినాబాద్, మార్చి 31 ప్రభాతవార్త:** క్రీస్తు పునరుద్ధానం ప్రతి మానవాళి కోసమేనని మొయినాబాద్ మెథడిస్ట్ జిల్లా అధికారి రెవరెండ్ పిట్ట విజయరావు అన్నారు. క్రీస్తు సిలువలో మరణించి మానవాళి చేసిన తప్పిదాల కోసం ఆయన రక్తాన్ని సిలువలో కార్చి ఈ మానవాళికి పరలోక రాజ్యానికి ప్రవేశం కల్పించారని, క్రీస్తు పునరుద్ధానం మూడవ దినమున తిరిగి లేచాడని తెలిపారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే తర్వాత ఆదివారం ఏసుక్రీస్తు సిలువలో మరణించి తిరిగి లేచిన సందర్భంగా క్రైస్తవులంతా క్రీస్తు పునరుద్ధాన దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ పిట్ట విజయరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళి తప్పిదాల కోసం మరణించెనని, వాటిని క్షమించి పరలోక రాజ్యానికి దారి వేసాను అని నినాదాలు చేస్తూ పాటలు పాడుతూ ఘనంగా ఈస్టర్ సూర్యోదయపు ఆరాధన నిర్వహించినట్లు తెలిపారు. క్రీస్తు ప్రతి మానవాళి కోసం తన ప్రాణాన్ని లెక్క చేయకుండా కలవరిలో బలియాగం అయ్యాడని తెలిపారు. సురంగల్ గ్రామంలో సిలువ గుట్ట వద్ద సూర్యోదయపు ఆరాధన ఘనంగా నిర్వహించారు. మెథడ్ సంఘాల కమిటీ, సంఘాల క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంగ్లీషు లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**మొయినాబాద్, మార్చి 31 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వికారాబాద్‌లో డిగ్రీ కళాశాలలో ఇంగ్లీషు బోధనకు పార్ట్‌టైం ప్రాతిపదికన లెక్చరర్‌గా పని చేయుటకు ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 55 శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్‌డి, సెట్ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల 3న సాయంత్రం 4 గంటలలోగా మొయినాబాద్ మండలం తోల్కట్ట సమీపంలోని ఎస్‌వి విద్యా సంస్థల క్యాంపస్‌లో ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలని డా.శర్మ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ డెమో ద్వారా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రుణాల రికవారితోనే సంఘము అభివృద్ధి

### -పిఎసిఎస్ చైర్మెన్ రాంచంద్రారెడ్డి


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పిఎసిఎస్ ఛైర్మెన్ రాంచంద్రారెడ్డి

**బంట్వారం, మార్చ్ 25 (ప్రభాత వార్త ) :** ప్రతి రైతు తమ రుణాల ు సకాలంలో రికవరీ చేయడంతోనే సంఘం అభివృద్ధి చెందుతుందని పిఎసిఎస్ ఛైర్మెన్ రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వారకు ప్రతి రైతు తమ రుణాల ు ఎప్పటికప్పుడు రికవరీ చేస్తున్నారని, అయితే 50 శాతం రికవరీ చేయడంవల్ల సంఘానికి మరిన్ని నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. పంట రుణాలు, స్వల్ప కాలిక రుణాల ు ఎప్పటికప్పుడు రైతులు రికవరీ చేసి, తిరిగి రుణాల ు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రైతులకు సుమారు రూ 20 కోట్ల పైబడి సంఘం లావాదేవీలు చేయడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది నుండి రైతులకు మరిన్ని రుణాల ు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సుదర్శన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాధాకృష్ణ గౌడ్, మాజీ సర్పంచులు, వివిధ పార్టీలకు చేందిన నాయకులు, రైతులు నర్సింహారెడ్డి, ఆలంపల్లి శ్రీనివాస్, యాదగిరి, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

**చేవెళ్ల, మార్చి 31 ప్రభాతవార్త :** క్రీస్తు మార్గాన్ని ప్రతిఒక్కరూ అనుసరించాలని ప్రీస్టు బోడ సిమోన్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలోని నూతన అపోస్తులిక సంఘంలో ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ సందర్భంగా ఉదయాన్నే క్రైస్తవ మందిరాలకు చేరుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మార్గాన్ని అనుసరించాలన్నారు. లోకం కోసమే క్రీస్తు ఎనలేని త్యాగాలు చేశారన్నారు. ఏసుక్రీస్తు బోధించిన ఐక్యత,అహింస, మానవత్వం సిద్ధాంతాల్ని ప్రజలందరూ ఆచరిస్తే విశ్వశాంతి సాధ్యమని పేర్కొన్నారు. ప్రార్థనలతో గ్రామాలు, పట్టణాల్లోని చర్చిలు సందడిగా కనిపించాయి. డీకన్‌లు సామేల్, పవన్,రవి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### వికారాబాద్ మన్సిపల్ కేంద్రంలో...



**వికారాబాద్ రూరల్, మార్చి 31, ప్రభాతవార్త** వికారాబాద్ మన్సిపల్ కేంద్రంలోని ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని బేతేలు ప్రార్థన మందిరంలో కన్నుల పండువగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని క్రైస్తవులు పునరుత్తాన శక్తితో ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ పాస్టర్లు ఉద్బోధించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభువు చూపిన మార్గంలో శాంతిసహనం పరస్పర సహకారం గుణాలతో అన్నివర్గాలు జీవించాలని సూచించారు. ప్రార్థనల అనంతరం క్రైస్తవులందరూ చర్చిలో ప్రేమ విందు జరుపుకుని రోజంతా చర్చిలో ఆనందంగా గడిపారు.

### షాబాద్‌లో..

**షాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :** ఈస్టర్ క్రైస్తవులకు అతిపెద్ద పండుగ. క్రీస్తు పరమపదించిన మూడు రోజుల తర్వాత అంటే ఆదివారం మళ్లి జన్మిస్తాడు. మండల పరిధిలోని మరియాపురం, కేశవగూడ, షాబాద్, బోనగిరిపల్లి, మద్దూర్ తదితర గ్రామాల్లో క్రైస్తవులు ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల పాదర్లు, పాస్టర్లు తదితరులు ఉన్నారు.


ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


విలేకరులతో మాట్లాడుతున్న గుర్రం కేశవులు

## ఎన్నికల తరువాత బీఆర్ఎస్ కనుమరుగు

### -కాంగ్రెస్ నేత గుర్రం కేశవులు

**ఆమనగల్లు, మార్చి31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు గుర్రం కేశవులు అన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన మొత్తం ప్రజావ్యతిరేకంగానే కొనసాగిందని, ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన వివరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతో ఆపార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ పార్టీ పట్ల విశ్వాసం సన్నగిల్లి నేడు కీలక నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని కేశవులు జోస్యం చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గుర్రం కేశవులు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గాడి తప్పిన తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దారిలో పెడుతున్నాడన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లోపు అమలు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి సర్కారుదని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ స్కీంల పథకాలు ప్రజాభిమానం చూరగొంటున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పూర్వపు పాలమూరు జిల్లాలో రెండు స్థానాలతోపాటు రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని కేశవులు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి పాలనకు లభిస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని రాష్ట్ర విపక్షాలు అర్థరహిత ఆరోపణలు చేస్తూ ప్రజలు ముందు అభసుపాలవుతున్నారని ఎద్దేవా చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి భారీ మెజార్టీతో విజయం సాధిస్తాడని కేశవులు జోస్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవిందర్‌నాయక్, పులికంటి మైసయ్య, సభావట్ శ్రీనునాయక్, రాగ్యనాయక్ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం


ఆలయం వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు

**ఆమనగల్లు, మార్చి31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వరస్వామి విగ్రహ ధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండువగా జరుగుతున్నాయి. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సంధర్భంగా హోమాలు, అభిషేకాలు, పూజా కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. వేదపండితులు నవీన్‌శర్మ నేతృత్వంలో పండితుల బృందం సంప్రదాయబద్ధంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామంతోపాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మూలవిరాట్‌లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకను పురస్కరించుకుని కంఠమేశ్వరస్వామి ఆలయం వద్ద తగిన వసతులు ఏర్పాటు చేశారు. ఉదయం నుండే భక్తుల రాక ప్రారంభమైంది. మహిళలు, పురుషులు, చిన్నారులు, యువత, వృద్ధులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి కళ్యాణి రాము దంపతులు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా హాజరుకాగా ఆలయ మర్యాదలతో వారిని ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గౌడ ఆలయ ఉత్సవ కమిటీ ప్రతినిధులు వల్లభదాసు వీరేశ్‌గౌడ్, కొప్పుల శేఖర్‌గౌడ్, శ్రీనుగౌడ్, రవిగౌడ్, వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, బాలరాజుగౌడ్, కర్నాటి కృష్ణగౌడ్, మారుపాకుల నర్సింహ్మగౌడ్, కృష్ణగౌడ్, బాలస్వామిగౌడ్, శ్రీనుగౌడ్, మహేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.


పాపిశెట్టి రాము దంపతులను సన్మానిస్తున్న నిర్వాహకులు

## సిమెంట్ నిర్మాణం పూర్తి : ఆనందంలో గ్రామస్థులు

**కొందుర్గు, మార్చి 31, (ప్రభాతవార్త) :** గుంతలు గుంతలుగా మారిన రోడ్డును నాణ్యత పాటిస్తూ ఎంతో అందంగా సిమెంట్ రోడ్డు నిర్మాణాని సకాలంలో పూర్తి చేయుటంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నఉంచి లాలాపేట్ వెళ్లే రహదారిలో గాడిబావి నుంచి ముచ్చర్లకుంట వరకు పెద్ద గుంతలు పడి కనీసం పాదాచారులు నడువటానికి రాకుండా మారింది. వర్షకాలంలో అయితే గుంతల్లో నీరు ఉండటం చేత అనేక మంది కింద పడిపోయేవారమని కొందరు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన వీర్లపల్లి శంకర్‌కు సమస్యను పార్టీ కార్యకర్తలు వివరించారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే తప్పక సిమెంట్ రోడ్డు వేయిస్తానని ఆయన హామీఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొదటి విడతలోనే 30 లక్షలు మంజూరు చేశారు. యుద్ధ ప్రతిపాదికన గత నెలన్నర రోజులుగా సదరు కంట్రాక్టర్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు సహకారంతో సిమెంట్ రోడ్డును నిర్మించి ఆదివారం నాడు ప్రజలు రాకపోకల నిమిత్తం అందుబాటులోకి తెచ్చారు.

### ఎమ్మెల్యే వీర్లపల్లికి రుణపడి ఉంటాము

గుంతలమయమైన రహదారిని ప్రయాణీకుల సౌకర్యార్థం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 30 లక్షల నిధులను మంజూరు చేసి సదరు కంట్రాక్టర్ చేత సకాలంలో నిర్మాణం పూర్తి చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఎంతో రుణపడి ఉంటామని కొందుర్గు, లూర్దునగర్, ఉమ్మెంత్యాల్, లాలాపేట తదితర గ్రామాలకు వెళ్లే ప్రయాణీకులు, ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.


నిర్మాణం పూర్తి అయిన సిమెంట్ రోడ్డు


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

### ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామకమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**బొంరాస్‌పేట్, మార్చి31, ప్రభాతవార్త :** దుద్యాల్ మండలం కుదురుమళ్ళ గ్రామంలో వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి సుభాష్ అధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ నూతన గ్రామకమిటీని ఏకగ్రావంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమాన్ని మరింత బలంగా తయారుచేసి ఉద్యమ కార్యచరణ హక్కుల సాధనకోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామకమిటీ నూతన అధ్యక్షులుగా శివగళ్ల సాయిలు, ఉపాధ్యాక్షులుగా జగ్గల మహేష్, అధికారప్రతినిధిగా ఆర్ ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా జె వెంకటేష్, కార్యదర్శులుగా ఆంజనేయులు, మహేష్‌ను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కొడంగల్ ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రాయప్ప, గ్రామసభ్యులు పాల్గొన్నారు.

### రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంటు ప్రారంభం


ఆర్వో ప్లాంటును ప్రారంభిస్తున్న వెంకటేశ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** విద్యార్థులకు మంచినీటిని అందించేందుకు ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసినందుకు పవన్‌రెడ్డి సేవలను రోటరీ క్లబ్ అధ్యక్షుడు కె. వెంకటేశ్ కొనియాడారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్ ఆధ్వర్యంలో ఐడియా ఏస్టేట్ భాగస్వామి బి. పవన్ రెడ్డి తన తండ్రి మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ రోటరీ క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి మీనాక్షి, ఐడియా ఏస్టేట్ యాజమాన్య కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, పాఠశాల ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయులు నర్సింహ యాదవ్, రోటరీ క్లబ్ సభ్యులు భరత్, వంశీ, శ్రీనివాస్, గణేశ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్న స్వామి దేవాలయం నిర్మాణానికి విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేస్తున్న విశ్వనాథంగుప్తా, ఆశోక్

**షాబాద్, మార్చి 31, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్నస్వామి ఆలయానికి షాబాద్ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దండు విశ్వనాథంగుప్తా రూ.51వేల నగదు, ఎంపీటీసీ ఆశోక్ రూ.51వేల నగదు ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... మల్లన్న దేవాలయం అభివృద్ధికి దండు విశ్వనాథంగుప్తా, ఎంపీటీసీ ఆశోక్ విరాళాలు ఇవ్వడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు సుధాకర్‌రెడ్డి, శంకరయ్య తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినోద్‌కుమార్


సీఎం రేవంత్‌రెడ్డితో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్‌కుమార్

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. చౌదరిగూడకు చెందిన వినోద్‌కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేతల ద్వారా సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలంలో యూత్ కాంగ్రెస్ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, పేదలకు పథకాలపై అవగాహన కల్పించే విషయాలు, ప్రజల ఇబ్బందులపై చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు చేరేవిధంగా కార్యకర్తలు చొరవచూపాలని సూచించినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలో యూత్ కాంగ్రెస్ విభాగం మరింత బలోపేతం అవుతుందని వినోద్‌కుమార్ తెలిపారు.

### డ్రైవర్‌పై దాడిచేసిన నలుగురిపై కేసునమోదు

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** డీసీఎం డ్రైవర్‌పై దాడి చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. బైపాస్ రహదారిపై కోళ్ల లోడుతో హైదరాబాద్ ఖైరతాబాద్‌కు వెళ్తున్న ఆశోక్ లీలాండ్ పార్టనర్ వాహనాన్ని ఓఆర్ఆర్ వంతెన వద్ద రెండు బైక్‌లపై వెళ్తున్న నలుగురు యువకులు ఆపి డ్రైవర్ కేశవులును బూతుమాటలు తిట్టి కొట్టిడంతో అతడు 100 డయల్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో నైట్ డ్యూటీలో ఉన్న పోలీసులు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని నలుగురు వ్యక్తలను అదుపులోకి తీసుకొని ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బైక్‌లు పక్కలకు వెళ్లడానికి వ్యాన్ డ్రైవర్ హారణ్ కొట్టడంతోనే వారు ఆపి గొడవ పడి కొట్టారని తెలిపారు. హయత్‌నగర్‌కు చెందిన బాదితుడు డ్రైవర్ కేశవులు ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఘట్‌కేసర్‌కు చెందిన మహేశ్, సయ్యద్, నదీమ్, తేజలపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సైదులు తెలిపారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**LOST**

★ I, BOURY SHETTY VARALA KAMALA S/o. BOURY SATHYANARAANA, R/o. P.No.20, Vivek Nagar Cly, Jillelaguda, Meerpet, R.R.Dt, I Lost my Original Sale Deed while Travelling from my Home to Area Hospital, Vanasthalipuram. Sale Deed Document bearing No.629/2018. If Anyone Found Cont: 9393748101.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



గీతామందిర్‌లో సంకీర్తన నిర్వహిస్తున్న దృశ్యం

## అఖండ హరేరామ హరేకృష్ణ నామ సంకీర్తన

### -12 గంటల పాటు కొనసాగిన భజన

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ గీతామందిర్‌లో ఆదివారం అఖండ హరేరామహరేకృష్ణ నామసంకీర్తన నిర్వహించారు. శ్రీమద్భగవద్గీతా భక్త సమాజం సౌజన్యంతో నిర్వహించిన భజన ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 12 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది. మెరుగు రాజేంద్రప్రసాద్ భగవద్గీతా చిత్రి కళా-ప్రజాపీఠం ఆహ్వానం మేరకు శ్రీసదానంద యోగీశ్వరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్రహ్మాచారి చిత్వరూప్ (జగదీశ్వర్) గీతా వ్యాఖ్యానం చేయగా ప్రవళిక-శ్రీనివాస్ దంపతులు 10వ గీత ప్రదర్శనకు 108 ప్రసాదములు వరము చేశారు. ప్రద్మజానంద (ముని) దీపక్‌శర్మలు చిత్రవ్యాఖ్యానం చేయగా సుచరిత (సూర్యదేవరా) పద్మపట్నాల, మణి-శ్రీనివాస్‌లు గీతా సందేశములను అందించారు. ఈకార్యక్రమంలో శ్రీమద్భగవద్గీతా భక్త సమాజం సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని సంకీర్తన చేశారు. ఈసందర్భంగా స్వర్గీయ వేల్పుల రాములు జ్ఞాపకార్థం వేల్పుల బాలమణి కూతుళ్లు, అల్లుళ్ల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

## భక్తిశ్రద్ధలో రంజాన్ జరుపుకోవాలి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, మార్చి 31, (ప్రభాతవార్త) :** ఈ మాసం ఎంతో పవిత్రమైనదని ప్రతి ఒక్కరు రంజాన్ పర్వదినోత్స వాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి ఎంతో పవిత్రతో రంజాన్ పర్వదినోత్స వాన్ని జరుపుకుంటారని ఇలాంటి పండుగలను మైనార్టీ సోదరులు ఆనందోత్స వాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మైనార్టీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి, అందె మోహన్, ఖదీర్, నర్సింహ్మ, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మార్చి 31, (ప్రభాతవార్త) :** నేటి యువత స్వశక్తితో ఎదుగుతు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ మెడికల్ షాపు ప్రారంభోత్స వంలో పాల్గొన్న ఆయన షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితిలో యువత ఎవరిపై ఆధారపడకుండా తమ సొంతంగా ఏదో ఒక రంగంలో రాణిస్తున్నారని ఆయన కొనియాడారు. తాము రాణిస్తూ ఇతరులకు ఉపాధికల్పించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జడ్పీటీసి తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, చెన్నయ్య, మైనార్టీ నాయకులు జమ్రుద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## త్వైకాండోతో క్రమశిక్షణ, ఆత్మరక్షణ: ఎంపిపి

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** త్వైకాండోతో విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మరక్షణ కల్గుతుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టియుయు ప్రధానకార్యదర్శి హనుమంత్ ఆధ్వర్యంలో ఆదివారం త్వైకాండో బెల్ట్ ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఈసందర్భంగా త్వైకాండో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపిపి చేతుల మీదుగా బెల్టు, ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో త్వైకాండో మాస్టర్ నాగరాజు, నాయకులు గాయరు విశ్వనాథ ం, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన కళ్యాణ్ శ్రీనివాస్, అరుణ్‌కుమార్

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అ ంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 155వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌సీఎల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వేమూరి కళ్యాణ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. మహనీయుల జీవిత చరిత్రను యువత తెలుసుకొని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు. పీబిఐ మేడ్చల్ జిల్లా కన్వీనర్ ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్‌కు భారతరత్న ప్రధానం చేసి 34 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, నాయకులు ఉట్కూరి అశోక్‌గౌడ్, బండారు రాందాస్, రాజేశ్‌కుమార్, సత్యం, ఆనంద్, వెంకటేశ్వర్లు, చందు, గణేశ్‌గౌడ్, విష్ణు, సచిన్, ప్రవీణ్, అఖిల్, ప్రిన్సి, తృప్తి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గ్రామ కమిటీ ఎన్నిక

**రాయపోల్ మార్చి 31 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ ఆధ్వర్యంలో గ్రామ బూత్ కమిటీలను ఎన్ను కున్నారు. వడ్డేపల్లి బూత్ కమిటీ అధ్యక్షులుగా నుచ్చు కరుణాకర్, గంగిరెడ్డి రవి, బంటు మహేష్, పాపని రామకృష్ణలను ఎన్నుకున్నట్లు రాజాగౌడ్ తెలిపారు. నాయకులు రోయ్యల శ్రీనివాస్, బంటు చందు, బోజగిరి కృష్ణ, గణేష్, బాలరాజు, యాదగిరి, మల్లేశం, సాయి, నర్సింలుపాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో 8వ ముజిగల్ అకాడమీ

భారతదేశపు అతిపెద్ద మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ ముజిగల్ తమ 8వ అత్యాధునిక సంగీత అకాడమీని హైదరాబాద్‌లోని బీరంగూడలో ప్రారంభిం చింది. బీరంగూడలో ఉన్న అకాడమీ సాటిలేని అత్యాధునిక సౌకర్యాలు కలిగి ఉంది. ఇక్కడ గాత్రం మరియు వాయిద్యంతో సహా సంగీతం నేర్చుకోవడానికి అత్యంత అనుకూలమైనది. ముఖ్య అతిథి శ్రీమతి అనన్య భాస్కర్, గౌరవ అతిథులు కాటా శ్రీనివాస్‌గౌడ్, డా. లక్ష్మీనారాయణ ఏలూరి సమక్షంలో దీనిని ప్రారంభించారు.

# ఘనంగా శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

## పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**ఘట్‌కేసర్, మార్చి 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బొక్కోనిగూడలో శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. పాత ఆలయాన్ని జీర్ణోద్దరణ చేసి నూతనంగా నిర్మించిన ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య ప్రతిష్ట పూజలు చేశారు. మంటపు పూజలు, స్థాపిత దేవతాహావనము, గర్తన్యాసము, యంత్రప్రతిష్ట, మూర్తిప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, బింబదర్శనము, బలిహరణ, హరతి, శాంతికళ్యాణం నిర్వహించారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్‌రెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావని యాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు విచ్చేసి శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించుకోగా స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డి, ఆలయకమిటీ బొక్క జంగారెడ్డిలు వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు వివిధ ఆహారపదార్థాలతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, కాంగ్రెస్ మేడ్చల్ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, కోఆప్షన్ సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచులు మెడబోయిన వెంకటేశ్, పోతబత్తిని స్టీవెన్, వేముల సంజీవగౌడ్, మాజీ ఎంపిటిసిలు సగ్గు అనిత, కందుల కుమార్, డీసీసీ కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు బొక్క జంగారెడ్డి, కొంతం రాంరెడ్డి, బర్ల దేవేందర్, కోరుబోతు నాగరాజు, నాయకులు బొక్క శ్రీనివాస్‌రెడ్డి, చిలుగూరి వెంకటేశ్, బద్దం జగన్మోహన్‌రెడ్డి, నర్రి కాశయ్య, బొక్క సుధాకర్‌రెడ్డి, బర్ల రాధాకృష్ణ, బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క రవీందర్‌రెడ్డి, బర్ల హరిశంకర్, బొక్క కృష్ణారెడ్డి, బొక్క సత్తిరెడ్డి, బొక్క శ్రీనివాస్‌రెడ్డి, చిలుగూరి మంకయ్య, సగ్గు శ్రీనివాస్, నార్ల మల్లేశ్‌యాదవ్, వేముల రాజుగౌడ్, అశోక్‌రెడ్డి, మోత్కుపల్లి శ్రీనివాస్, అబ్బగోని నాగరాజుగౌడ్, సుధాకర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, అర్చకులు హీరారాల్ తదితరులు పాల్గొన్నారు. బొక్క ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ గావించారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఎదులాబాద్ రోడ్డు నుంచి దేవాలయం వరకు పెద్దసంఖ్యలో సా ్వగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.



బొక్కోనిగూడలో శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించుకున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు



ఈదమ్మజాతరలో బోనం ఎత్తిన మాజీ సర్పంచ్ శ్రావని

## ఈదమ్మ తల్లి దయంతో ప్రజలంతా ఆనందంగా ఉండాలి

### జెడ్పి చైర్‌పర్సన్ అనితారెడ్డి

**కందుకూరు, మార్చి 31, ప్రభాతవార్త:** మండల పరిదిలోని దెబ్బడగూడ గ్రామంలో ఈదమ్మ దేవాలయం మూడవ వార్షికోత్స ం కన్నుల పండుగగా జరిగింది. అధివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున అమ్మవారికి బోనంఎత్తి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అమ్మవారి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చేర్పర్స న్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు తీగల క్రిష్ణారెడ్డి, జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ ఏనుగు జంగారెడ్డి, స్తానిక మాజీ సర్పంచ్ శ్రావని లు పాల్గొని అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గ్రామదేవతలను కొలవడం గ్రామానకి అన్ని విదాలుగా మేలు జరుగుతుందన్నారు. ప్రజలంతా సుఖసంతోశాలతో అయురారోగ్యాలతో అమ్మవార్ల కరుణా కటాక్షాలతో జీవిస్తారన్నారు. దైవసన్నిదిలో పూజా కార్యక్రమాలలో పాల్నోడం వలన మానసికంగా అనందాన్ని ఇస్తుందని సూచించారు. అమ్మవార్ల దయవలన ప్రజలంతా సుఖంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, యాదగిరి, నర్సింహ్మ, అంజనేయులు, శ్రీరాములు, క్రిష్ణానాయక్, అందుగుల సత్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, కాకి నర్సింహ్మ, సరికొండపాండు, ప్రభాకర్, వెంకటేష్, లతోపాటు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## చౌదరిగూడ మల్లన్న జాతరలో పాల్గొన్న కస్తూరి నరేందర్



**శంషాబాద్, మార్చి 31, ప్రభాతవార్త** ఆదివారం శంషాబాద్ మండలంలోని చౌదరిగూడ గ్రామంలో జరిగిన మల్లన్న జాతర కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కస్తూరి నరేంద్ర ముదిరాజ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. చౌదరిగూడలో జరిగిన మల్లన్న జాతర కార్య క్రమానికి హాజరైన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు తీసుకుని మల్లన్న స్వామిని దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రదాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ పెద్దషాపూర్ మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ జిల్లా ఆనంద్ గోనెల గోవర్ధన్ సప్తగిరి గౌడ్ జహంగీర్, శ్రీనివాస్ మల్లికార్జున్ ప్రేమ్ అలోక్ బొర్రా నందు శివ మల్లేష్ కన్నా దేవేందర్ లింగం ప్రభాకర్ బిక్షపతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లలో 1996-1997 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను పల్గుట్టలోని ఓ ఫాంహౌజ్‌లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 27 సంత్సరాల తరువాత కలిసిన స్నేహితులందరు నాటి మధురానుభూతులను గుర్తు చేసుకుంటు అనందంగా గడిపారు.

(చేవెళ్ళ-ప్రభాతవార్త)

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

### -బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు

**ములుగు, మార్చి 31 (ప్రభాతవార్త):** దేశ ప్రజల అభివృద్ధి బిజెపి పార్టీ నరేంద్రమోడితోనే సాధ్యమవుతుందని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవ నేని రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం ములుగు మండలం లక్ష్మక్క పల్లి విపిజె ఫంక్షన్‌హాల్‌లో బిజెపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇపనపటి వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా సిద్దిపేట జిల్లాలో దోచుకున్న దొంగ వెంకట్రాంరెడ్డి తనపై పోటీ చేస్తున్నారని తెలి పారు. సిద్దిపేట జిల్లాలో దోచుకున్న వ్యక్తికి ఓటు వేసి మోసపోవద్దన్నారు. గతంలో జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్ ముంపు గ్రామాల ప్రజలను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి ప్రజలకు నష్టంచేసిన వెంకట్రాంరెడ్డి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఎద్దేవ చేశారు. ఆనాడు ముంపు గ్రామాల ప్రజల తరపున పోరాటం చేస్తే నాపై పోలీసులతో దాడి చేయించిన వ్యక్తి అన్నారు. ములుగు మండలంలో ప్రభుత్వ భూములను దొంగలకు దోచిపెట్టి వందల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు ఆ డబ్బుతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. గజ్వేల్‌లో బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రతాప్‌రెడ్డికి ఎంపి టిక్కెట్ ఇస్తామని నమ్మించి గొంతు కోశారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శ్రీనివాస్, మాజీ జెడ్‌పిటిసి సింగం సత్తయ్య, మాజీ సర్పంచ్ సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగం ఆవిష్కరణ

**గజ్వేల్ టౌన్, మార్చి 31 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీ కన్యకాపరమే శ్వరి ఆలయం వద్ద వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ, గోపూజ మహోత్స వం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజ మౌళి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్‌లు పాల్గొన్నారు.

### సమ్మర్ కలెక్షన్ మెరిసిపోండి!

భారతదేశంలోని ప్రముఖ ఈవనింగ్ అండ్ అకేషన్ వేర్‌బ్రాండ్ సోచ్ తమతాజా స్ప్రింగ్ సమ్మర్ కలెక్షన్‌ని విడుదల చేసింది. ఈ కొత్తకలెక్షన్ లోమీ సమ్మర్ వార్డ్ రోబ్‌ను ప్రత్యేకంగా ఎథ్నిక్ అందాలతో సమున్నతం చేస్తామని హామీ ఇచ్చే అనేక రకాల ఫ్యాబ్రిక్స్ స్టైల్స్ ఉన్నాయి.

## బాధిత పూర్వ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



బాధిత పూర్వ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పలువురు పూర్వవిద్యార్థులు, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి

**శామీర్‌పేట, మార్చి 31, ప్రభాతవార్త** దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 1986-1987 పదవతరగతి బ్యాచ్ వారు తోటి పూర్వ విద్యార్థులుగ ఉన్న వారిలో మృతిచెందిన ఇద్దరి బాధిత కుటుంబాల వారికి తోటి నాటి పూర్వ విద్యార్థులుగా కలిసి పేద బాధిత రెండు కుటుంబాల వారికి ఆర్థిక సహాయంను అందజేసినట్లు పలువురు పూర్వ విద్యార్థులు, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి తెలిపారు. ఆదివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 36ఏళ్ల తరువాత గత వారం కిందట ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న సంగతి తెలిసిందే. అయితే పూర్వ విద్యార్థులు సుమారు 40మంది వరకు ఉన్నట్లు పేదలకు, తోటి పూర్వ విద్యార్థుల కుటుంబాలను ఆర్థికంగ ఆదుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థులలో తిరుచుగల్ల శ్రీహరి మృతి చెందటంతో వారి బాధిత కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేసినట్లు తెలిపారు. పూర్వ విద్యార్థిని అబీద్ (తల్లి, తండ్రి) మృతిచెందినందున వారి పిల్లలకు 10వేలు, భర్త మృతితో సబియాకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేసినట్లు వారు తెలిపారు. తోటి పూర్వ విద్యార్థులలో కుటుంబాలు ఆర్థికంగ ఇబ్బందులు ఉన్నవారిని, బాధితులను ఆదుకోవటానికి పూర్వ విద్యార్థులు ఆర్థికంగ సేవా భాగంగ ఆదుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. పూర్వవిద్యార్థుల గ్రూపును జ్యోతిర్మయి, నవీన్, ఇందిర, మరి కొందరు కృషి చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బాధితులకు ఆర్థిక సహాయంను అందరి తరపున మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, మల్లారెడ్డి, యాదగిరి, రమేశ్, అంజనేయులు, మరి కొందరు పాల్గొన్నారు.

## చేవెళ్ల ప్రత్యేక్ష రాజకీయాల్లోకి మల్గారి వారి వారసుడోచ్చాడు

### చేవెళ్ళలో పెరిగిన బిజెపి బలం

### డాక్టర్ వైభవ్‌రెడ్డి రాకతో యువకుల్లో నూతనోత్సహం



మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి సమక్యంలో బిజెపి తీర్థం తీసుకున్న విజయలక్ష్మి, విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి

**చేవెళ్ళ, మార్చి 31, ప్రభాతవార్త చేవెళ్ల** ప్రత్యేక్ష రాజకీయాలల్లోకి మల్గారి వారి వారసుడోచ్చాడన్న వార్త దావనంలా వ్యాపిస్తుంది. చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షురాలు మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి దంపతులు కుమారుడు మల్గారి వైభవ్‌రెడ్డి వృత్తి రిత్యా వైద్యుడు కాని సమాజ సేవ చేయాలని రాజకీయాల్లో వచ్చారు. ఇటీవల కాలంలో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపి తీర్థం తీసుకోవడంతో చేవెళ్ల బిజెపికి బలం మరింతగా పెరిగింది. వైద్యుడ మల్గారి వైభవ్‌రెడ్డి బిజెపిలో చేరడంతో యువతలో నూతనోత్స హం పెరిగింది. చేవెళ్ల గ్రామానికి మల్గారి కుటుంబం చేసిన సేవలు చీరస్మరణీయంగా ఉన్నాయి. చేవెళ్ల గ్రామానికి మల్గారి మల్లారెడ్డి సుదీర్ఘకాలం సర్పంచ్‌గా పనిచేసి ప్రజల మన్ననలు పోందారు. ఇళ్లు లేని నిరుపేదలకు మొట్టమొదట ఇందిరమ్మ ఇళ్లు కట్టించిన ఘనత అయనకు మాత్రమే దక్కింది. ఎళ్ళ తరబడి సర్పంచ్‌గా పనిచేసి మచ్చలేని రాజకీయకుడిగా పెరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మల్గారి విజయభాస్కర్‌రెడ్డి చేవెళ్ల మండల పరిషత్ అధ్యక్షుడుగా పనిచేసి చేవెళ్లతో పాటు మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. ఎంతో ఉందాతనంతో తన పదవికి తగిన న్యాయం చేశారని ఇప్పటికి అయనకు గుర్తు చేసుకుంటారు. మళ్లీ మల్గారి కుటుంబం నుండి మల్గారి వారి కోడలు మల్గారి విజయలక్ష్మీ కూడ ఎంపిపి గా పనిచేసి తనకంటే ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. మండలంలోని ప్రతి పాఠశాలకు తన సోంత నిధులలతో సౌకర్యాలను కల్పించి విద్యరంగంకు ప్రాధాన్యత నిచ్చారు. ఇలా ఎవరో ఒకరు మల్గారి వారి కుటుంబ సభ్యులు రాజకీయాల్లో రావడం వారు సేవలు చేయడం చేవెళ్ళ ప్రజలు అదృష్టంగా మారింది. రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు సంపాదించుకుంటున్న రోజుల్లో మల్గారి వారి కుటుంబం మాత్రం ప్రజా సేవనే పరమావదిగా బావించి సేవలు చేస్తున్నారు. మల్గారి వారి వారసత్వంను అందిపుచ్చుకున్న డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి కూడ తమ తాత, తండ్రుల మాదిరిగానే సేవ చేసేందుకు ప్రత్యేక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఇటీవల కాలంలో మల్గారి వైభవ్‌రెడ్డి బిజెపి తీర్థం తీసుకుని గ్రామాలల్లో బిజెపి పటిష్టతకు పాటుపడుతున్నారు. చేవెళ్ల ప్రత్యేక్ష రాజకీయాల్లోకి మల్గారి వైభవ్‌రెడ్డి వచ్చినప్పటికి నుండి ఇప్పటి వరకు అశలో ఉన్న నేతల్లో భయం పట్టుకుంది. ఎదిఎమైనా మల్గారి వైభవ్‌రెడ్డి బిజెపిలో చేరికతో చేవెళ్ల బిజెపికి నూతనోత్స హం వచ్చింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో కావడంతో మరింతగా బలంగా మారింది. రానున్న రోజుల్లో చేవెళ్ల ప్రత్యేక్ష ఎన్నికల్లో పోటకి సిద్దంగా ఉన్నామంటూ బిజెపి నేతలు సైతం సవాల్ విసిరే స్దాయికి చేరారంటే బిజెపి ఎంత బలంగా మారిందో అర్దమౌతుంది. మల్గారి కుటుంబం చేరడంతో చేవెళ్లతోపాటు మండలంలోని ప్రతిగ్రామంలో బిజెపి గ్రాఫ్ పెరిగింది.



తూంకుంటలో శ్రీమల్లిఖార్జునస్వామి బోనాల పండుగలో బోనం ఎత్తుకున్న మల్కాజ్‌గిరి ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునితా మహేందర్‌రెడ్డి, పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, నాయకులు, బోనాలతో మహిళలు, భక్తులు

## ఘనంగా తూంకుంట శ్రీమల్లిఖార్జునస్వామి బోనాల పండుగ

**శామీర్‌పేట, మార్చి 31, ప్రభాతవార్త**

తూంకుంటలోని శ్రీమల్లిఖార్జునస్వామి జాతర సందర్భంగ జరిగిన బోనాల పండుగ సందర్భంగ మల్కాజ్‌గిరి కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు వేరు వేరుగా విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం సాయం త్రం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని శ్రీమల్లిఖా ర్జున స్వామి నూతన ఆలయం శ్రీస్వామి వారి కల్యాణం, బోనాల పండుగ సందర్భంగ భక్తులతో పాటు మల్కాజ్‌గిరి ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతా మహేందర్‌రెడ్డి విచ్చేసి బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి దర్శించుకున్నారు. ఆమెతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి గ్రామ పెద్దలు మాజీ సర్పంచు బి.దయాసాగర్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, టిఆర్ రవీందర్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, మల్లేశ్‌యాదవ్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, పలువురు నాయకులు స్వాగతం పలికి సన్మానింకారు. అదే విధంగ మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కూడ విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి గ్రామ పెద్దలు బి.దయాసాగర్‌యాదవ్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్‌లు, బిజెపి రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్‌గౌడ్, జి.కృష్ణారెడ్డి, పలువురు నాయకులు స్వాగతం పలికి సన్మానించారు. తూంకుంటలోని శ్రీమల్లిఖార్జునస్వామి పండుగ ఘనంగ జరిగింది. పలు పార్టీల నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, పాల్గొన్న మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, నాయకులు

## తస్మాత్ జాగ్రత్త... ముట్టుకుంటే షాక్...



**షాద్‌నగర్, మార్చి 31, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం చటాన్‌పల్లి. ఎంఎస్ఎన్ కంపెనీ మధ్యన జాతీయ రహదారి 44పై ఉన్న బ్రిడ్జీను ముట్టుకుంటే షాక్ తగులుతుంది. జాతీయ రహదారిపై ఉన్న ఈ బ్రిడ్జి పై కొంతమంది ప్రయాణీకులు తమ వాహనాన్ని ఆపి సేదతీరుతున్న సమయంలో ఆ బ్రిడ్జిని పట్టుకున్నారు. దాంతో వారికి షాక్ తగలడంతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. అనంతరం వారు ఒక టెస్టర్ సహాయంతో షాక్ కొడుతున్న సంఘటనను వీడియోగా తీసి మీడియాకు విడుదల చేశారు. సమీపంలోనే హైటెన్షన్ లైన్ ఉండటం, బ్రిడ్జీ కింద నీరు ఉండటంతో షాక్ వస్తుందేమోనని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి షాక్ ఎక్కడి నుంచి వస్తుందో తెలుసుకొని ఎలాంటి అపాయం జరగక ముందే చర్యలు చేపట్టాలని వారు కోరారు.

## లింగాయత్‌ల అభ్యున్నతికి కృషి చేశా

### బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్

**జహీరాబాద్, మార్చి 31, ప్రభాతవార్త:** లింగాయత్‌లను ఓబిసిలో చేర్చేందు అనేక ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కినట్లు బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో పార్యటన నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పట్టణంలోని అనుభవ మండపంలో లింగాయత్‌ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్‌గా తనకు అవకాశం బాధ్యతలు అప్పగిం చడం ఆనందంగా ఉందని, అందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.